క్లుప్తంగా

హనీఫ్‌కు సీనియర్ కమాండెంట్‌గా పదోన్నతి



బాధ్యతలు స్వీకరిస్తున్న హనీఫ్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సీఐఎస్‌ఎఫ్ యూనిట్ కమాండెంట్ అత్తార్ మొహ్మద్ హనీఫ్‌కు సీనియర్ కమాండెంట్‌గా పదోన్నతి లభించింది. 2006 బ్యాచ్‌కు చెందిన హనీఫ్ స్టీల్‌ప్లాంట్ సీఐఎస్‌ఎఫ్ యూనిట్ కమాండెంట్‌గా 2022 ఫిబ్రవరి 2న బాధ్యతలు స్వీకరించారు. కర్ణాటకకు చెందిన హనీఫ్‌కు తెలుగు భాషపై మంచి పట్టు ఉంది. ఆయన స్టీల్‌ప్లాంట్‌లో నేర నియంత్రణకు కృషి చేయడంతో, నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది. సీఐఎస్‌ఎఫ్ ఉన్నత యాజమాన్యం నుంచి పదోన్నతి ఉత్తర్వులు రావడంతో ఆయన శనివారం సీనియర్ కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను స్టీల్‌ప్లాంట్ ఉన్నతాధికారులు, వివిధ కార్మిక సంఘాలు, అసోసియేషన్ల నాయకులు అభినందించారు.

మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ విజేతకు సత్కారం




అప్పారావును సత్కరిస్తున్న వైఎస్సార్‌టీయూసీ నాయకులు

ఉక్కునగరం: అంతర్జాతీయ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన స్టీల్‌ప్లాంట్ బీఎఫ్ విభాగం ఉద్యోగి అండిబోయిన అప్పారావును స్టీల్ వైఎస్సార్‌టీయూసీ నాయకులు ఘనంగా సత్కరించారు. నేపాల్‌లోని పోఖరా ఇంటర్నేషనల్ స్టేడియంలో ఏప్రిల్ 1 నుంచి 5 వరకు నిర్వహించిన 93వ బాడీ వెయిట్ మాస్టర్ కేటగిరీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా, అప్పారావు ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా సెంట్రల్ స్టోర్స్ కూడలి వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, పిట్టారెడ్డి, పుల్లారావు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, పిన్నింటి సంతోష్, శశిభూషణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సంగీతంలో శిక్షణకు దరఖాస్తులు

సీతంపేట: కర్ణాటక సంగీతంలో ఉచితంగా శిక్షణకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంగీత జనకులం అధ్యక్షుడు ఇంద్రగంటి కాశీప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు. గాత్ర, వాయిద్య, వేద అభ్యాసంలో శిక్షణ పొందడానికి విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తులతో ఈ నెల 28వ తేదీ ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు తాటిచెట్లపాలెం ఇ.కె.సంస్కృతి సదన్‌లో జరగనున్న ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. వివరాలకు 93983 14502 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

150 మందికి కంటి పరీక్షలు



వైద్యశిబిరంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు

అక్కిరెడ్డిపాలెం: శ్రీ సత్యసాయి సేవా సమితి భెల్ అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం భజన మండలి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. అక్కిరెడ్డిపాలెం సత్యసాయి భజన మండలి నివాసంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు చేశారు. 20 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారని, వీరికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని క్యాంప్ కో–ఆర్డినేటర్ రాజు తెలిపారు. కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ కె.కేశవరావు, బీనారాణి, సమితి కన్వీనర్ రమేష్, వైఎస్సార్ సీపీ నగర కార్యదర్శి సంభ్రాన నూకరాజు, డాక్టర్ మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్.. అంటే భరోసా

‘జగన్ అంటే నిలువెత్తు నమ్మకం.. ఆ పేరు తలచుకుంటేనే ఓ భరోసా.. సంక్షేమానికి చిరునామా.. ఐదేళ్ల పాలనే ఇందుకు నిదర్శనం. కుల, మతాలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుంది. సచివాలయాల ద్వారా పాలనను చేరువ చేసి.. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిన జన నేతను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపిద్దాం’ అని ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. వాడవాడలా నిర్వహించిన సమావేశాలకు, ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జై జగన్.. జై జై జగన్ అంటూ వారంతా ఉత్సాహంగా నినదించారు.

- సంక్షేమ పాలనకు చిరునామా
- జననేతనే మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం
- వైఎస్సార్‌సీపీ నాయకుల విస్తృత ప్రచారం
- ప్రజల నుంచి విశేష స్పందన



75వ వార్డు సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ నాగమణి



72వ వార్డు మహిళా సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్ భార్య హిమగౌరి



మంగళపాలెం సమావేశంలో మాట్లాడుతున్న అమర్ సోదరి సురేఖ

పెదగంట్యాడ: పేదలందరి సంక్షేమం కోసం పాటుపడుతున్న జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని రాష్ట్ర మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ మాతృమూర్తి నాగమణి కోరారు. 75వ వార్డు ఇన్‌చార్జి గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతానగరం ఎస్సీ కాలనీలో సామాజిక భవనం వద్ద మహిళలతో శనివారం సాయంత్రం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత కోసం కృషి చేస్తూ.. వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యమిచ్చిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్‌ను గెలిపిస్తే గాజువాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ గోవిందరాజు, వెంకటేష్, అండిబోయిన లక్ష్మి, కొయ్య భారతి, నక్క వెంకటరమణ, పిట్టా రెడ్డి, రాములు, టేకేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

76వ వార్డులో ..

గాజువాక నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమర్‌నాథ్ సోదరి సురేఖ కోరారు. 76వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని రామచంద్రనగర్‌లో శనివారం సాయంత్రం మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రంబ నారాయణమూర్తి, చిక్కా సత్యనారాయణ, మంత్రి శంకర నారాయణ, బలగా రామారావు, పరంకుశం ప్రమీల, తాటికొండ జగదీష్, శీరం రమణ, శరత్‌కుమార్, అప్పలనాయుడు, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అమర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

గాజువాక : వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు గెలిపించాలని కోరుతూ ఆయన భార్య హిమగౌరి 72వ వార్డులో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో మెహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానికుడైన అమర్‌నాథ్ చదువుకున్న వ్యక్తి అని, ఆయన్ను గెలిపిస్తే గాజువాకను మరింతగా అభివృద్ధి చేస్తారని అన్నారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు రాజాన వెంకటరావు, ధనలక్ష్మి, విజయ, నాగమణి, సాయి వరలక్ష్మి, ఉరుకూటి అప్పారావు, రామకృష్ణ, కాశీప్రసాద్, నర్సింహారావు, విశ్వేశ్వరరావు, శంకర్, శేఖర్, సంతోష్, సురేష్, బొబ్బర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అన్నలా ఆదరించారు.. అండగా ఉందాం

అగనంపూడి: ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటేయాలని గాజువాక వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సోదరి గుడివాడ సురేఖ అన్నారు. 88వ వార్డు మంగళపాలెంలో ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆడపడుచులకు అన్నగా అండగా ఉంటూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. ఐదేళ్లలో జగనన్న అందించిన సాయాన్ని గుర్తుంచుకొని మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గంధ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు, నాయకులు దాడి నూకరాజు, వార్డు సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నే రావాలి

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగనన్నను తిరిగి ఎన్నుకోవాలని మంత్రి, గాజువాక వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ భార్య హిమగౌరి కోరారు. 85వ వార్డు పెదమడక వార్డు సచివాలయ కన్వీనర్ గెద్దాడ సత్యవతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులుగా పరుగులెత్తించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుందన్నారు. అన్ని రంగాల్లో అనూహ్యమైన అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఓటడిగే హక్కు ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, నాయకులు దాసరి సత్యవేణి, పార్వతి, సంతోషకుమార్, వాసు, పి.అప్పారావు, రమణమ్మ పాల్గొన్నారు.

68వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా గుడివాడ అమర్‌నాథ్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వరదాడ వెంకటరమణ, సంభ్రాన నూకరాజు, సీహెచ్.సతీష్, , శ్రీనివాస రెడ్డి, కునితి శ్రీనివాసరావు, ఎం.సత్యవతి, గొంతిన శ్రీనివాసరావు, పిళ్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

అగనంపూడి: సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీని తిరిగి గెలిపించుకోవాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. 85వ వార్డు దిబ్బపాలెం, దానబోయినపాలెం ప్రాంతాల్లో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యలమంచిలి చిన అప్పారావు, ఇల్లపు కొండలరావు, యలమంచిలి నరసింహరాజు, చిక్కాల బుజ్జి, దుల్ల సూరిబాబు, ఈగల తాతారావు, శీరంశెట్టి గోవిందరావు, ఇల్లపు జబ్బాలు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

79వ వార్డులో..

79వ వార్డు అగనంపూడి ప్రశాంతినగర్ వార్డు సచివాలయ పరిధిలో మహిళలు శనివాడ, గళ్లవానిపాలెం, పాత అగనంపూడి, షిర్డిసాయినగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మహిళలు రెండు జట్లుగా విడిపోయి గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని కోరారు. సంక్షేమ పథకాల కొనసాగింపు, అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం జగనన్నను గెలిపించుకుందామన్నారు.



పెదమడక సమావేశంలో మాట్లాడుతున్న హిమగౌరి



79వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మహిళా నాయకులు



68వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



85వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు



76వ వార్డు రామచంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సురేఖ



76వ వార్డులో సమావేశానికి హాజరైన మహిళలు

ఉక్కు పరిరక్షణకు నేడు ‘మహాగర్జన’

ఉక్కునగరం: ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాగర్జన నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని, సెయిల్‌లో విలీనం చేస్తామని రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని తెలియ చేయాలని, కార్మికులకు తక్షణమే వేతన ఒప్పందం అమలు చేయాలన్న డిమాండ్లపై ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కూర్మన్నపాలెంలోని దీక్ష శిబిరం వద్ద ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, నిర్వాసితులు తమ కుటుంబ సభ్యులతో హాజరు కావాలని పోరాట కమిటీ నాయకులు కోరారు.

సీఎం జగన్ సంస్కరణలకు ఆకర్షితులై..

- వైఎస్సార్‌సీపీలో పెద్ద ఎత్తున చేరికలు
- పార్టీకి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు
- మంత్రి, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్ తదితరులు

గాజువాక : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో అనేకమంది చేరుతున్నారని ఆ పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, భూపతిరాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పలువురు మహిళలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి అమర్‌నాథ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. కోవిడ్ సమయంలో రెండేళ్లపాటు వ్యవస్థలన్నీ స్తంభించి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యమంత్రి వైద్యపరంగా సేవలను అందించారని, అప్పుడు కూడా పేదలను ఆదుకున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపొందితే పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు మళ్లీ అందుతాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలే స్టార్ క్యాంపెయినర్లుగా ఈ విషయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

25న గాజువాక మ్యానిఫెస్టో విడుదల

ఈ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరూ చిరస్థాయిగా గుర్తుంచుకునే విధంగా గాజువాకను అభివృద్ధి చేస్తానని అమర్‌నాథ్ చెప్పారు. ఈ నెల 24న తాను నామినేషన్ వేస్తున్నానని, ఆ కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఈ నెల 25న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్నారన్నారని, అదేరోజు తాను గాజువాకకు చెందిన స్థానిక మేనిఫెస్టోను విడుదల చేస్తానని తెలిపారు. ప్రజల అభీష్టాలను గుర్తించి, స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ ఈ మ్యానిఫెస్టో ఉంటుందన్నారు. మరో 20 రోజులపాటు పార్టీ కోసం కష్టపడితే ఐదేళ్లపాటు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

ప్రజలకు అండగా వైఎస్సార్‌సీపీ: దేవన్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ గాజువాక అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా, అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు మనుగడ కోల్పోయాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడానికి సిద్ధపడిన బీజేపీకి ఈ ప్రాంత ప్రజలు ఎలాగూ ఓటు వేయరని, ప్రజలకు అండగా ఉన్న వైఎస్సార్‌సీపీని ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. కార్పొరేటర్ సుజాత మాట్లాడుతూ అమర్‌నాథ్‌కు తమ సహకారం ఉంటుందని, ఆయన విజయానికి అందరూ సమన్వయంతో పని చేద్దామని అన్నారు.

పార్టీలో చేరినవారిలో డి.ఈశ్వరమ్మ, జి.సాయి, బి.హిమబిందు, కె.రమాదేవి, పి.లక్ష్మి, డి.అనిత, లక్ష్మి, బి.అరుణ, పి.పద్మ, వి.వరలక్ష్మి, సీహెచ్.నూకరత్నం, ఎ.నూకరత్నం, వి.మంగదేవి, కె.సూర్యవేణి, యు.లక్ష్మి, వి.అప్పలకొండ తదితరులున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గొరుసు సత్యంరెడ్డి, పాల అప్పలరెడ్డి, కంది పైడినాయుడు, వి.రామకృష్ణరాజు, మూల ధనుంజయ్, బ్రహ్మానందరెడ్డి, మంగరాజు, సత్యనారాయణ, రామునాయుడు, నాగరాజు, గీత, సత్యనారాయణ రెడ్డి, అప్పారావు, భగవాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘గంగవరం’ కార్మికుల ఆందోళనకు సీపీఎం మద్దతు



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

పెదగంట్యాడ: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అదానీ గంగవరం పోర్టు కార్మికులు పోర్టు గేటు వద్ద చేపట్టిన ఆందోళన 11వ రోజుకు చేరుకుంది. నిర్వాసిత కార్మికుల ఆందోళనకు సీపీఎం మద్దతు తెలిపింది. శిబిరాన్ని సందర్శించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టు ఒకే ఏడాదిలో రూ.800కోట్లు లాభాలు ఆర్జించిదంటే దానికి ప్రధాన కారణం కార్మికులేనని, అటువంటి కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. కలెక్టర్ మాట గానీ, నగర పోలీస్ కమిషనర్ మాట కూడా పట్టించుకోని పోర్టు యాజమాన్యం మెడలు వంచే వరకూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 11 రోజులుగా పోర్టులో కార్యకలాపాలు నిలిచిపోయాయని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్మికుల పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గంగవరం పోర్టు నిర్వాసితుల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే ఉక్కు పరిరక్షణ



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు ప్రజలందరి ఆస్తి అని.. దానిని కాపాడుకునేందుకు ప్రజలను భాగస్వాములను చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఐక్య ఉద్యమాలతోనే స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలమన్నారు. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు శనివారానికి 1164వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సంస్థకు చెందిన వివిధ విభాగాల కార్మికులు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పాలన వల్ల దేశ ప్రజలు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారన్నారు. లక్షల కంపెనీలు మూతపడ్డాయని, కార్మికులు పనిలేక రోడ్డున పడ్డారన్నారు. విదేశాల నుండి నల్ల ధనాన్ని తీసుకువస్తానని చెప్పి.. దేశంలోని బ్యాంకులను ఊడ్చేశారన్నారు. నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు

మూడో రోజు మూడు నామినేషన్లు



నామినేషన్ దాఖలు చేస్తున్న కె.ఎ.పాల్

గాజువాక : గాజువాక ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు శనివారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇండియా కూటమి నుంచి సీపీఎం అభ్యర్థిగా మరడాన జగ్గునాయుడు నామినేషన్ సమర్పించగా, ప్రజాశాంతి పార్టీ అభ్యర్థిగా కె.ఎ.పాల్, జనవాహిని పార్టీ అభ్యర్థిగా చోడవరపు శంకర్ నామినేషన్లు దాఖలు చేశారు. గాజువాకలో ఇప్పటివరకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.లక్ష్మారెడ్డి తెలిపారు. సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడు గాజువాక మెయిన్‌రోడ్డులో శనివారం ర్యాలీ నిర్వహించిన అనంతరం పాత గాజువాకలో బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్.పుణ్యవతి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి, సీపీఐ నాయకుడు ఎ.జె.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక దళ సిబ్బంది

పెదగంట్యాడ: అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక దళ జిల్లా సహాయ అధికారి ఆర్.వెంకటరమణ విద్యార్థులకు సూచించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అగ్నిమాపక దళ వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాలు, నివారణపై విద్యార్థులకు పెదగంట్యాడలోని ఫైర్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలో చేసి చూపించారు. మంటలు వ్యాపించకుండా చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ఉపయోగించే సామగ్రిని ప్రదర్శించారు. వాటి పనితీరును విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పెదగంట్యాడ అగ్నిమాపక దళ సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక దళ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి.

తూర్పు తీరంలో ‘పూర్వీ లెహర్’



సముద్రంలో కాల్పులు జరుపుతున్న భారత నావికాదళానికి చెందిన నౌక

సింధియా: తూర్పు తీరంలో భారత నావికాదళం పూర్వీ లెహర్‌ను నిర్వహించింది. ఆపరేషన్ కంట్రోల్‌లో భాగంగా తూర్పు నావికాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సముద్ర భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు, భారత నావికాదళం సన్నద్ధతను అంచనా వేయడమే లక్ష్యంగా ఈ విన్యాసాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత నావికాదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాములు, విమానాలు, ప్రత్యేక దళాలు పాల్గొన్నాయి.